# తంబూర కథ

తంబూరు వాద్యం వాయిస్తూ వంతలతో కలసి చెప్పే కథ తంబూర కథ. ఈ కథకు వాద్యాలు (1) తంబుర - 1, (2) ఢిక్కీలు - 2, (3) కంజీర - 1 మొదలైనవి.

తంబూర వాయించు కళాకారులు పాటకూడా పాడతారు. వీరు చెప్పే కథలు (1) కాంభోజ రాజు కథ, (2) బాలనాగమ్మ కథ, (3) గాంధారి కథ మొదలైనవి చెప్పతుంటారు. పాట పాడే కళాకారిణి శ్రీమతి ఉప్ర గన్నెమ్మ. వీరు తమ అమ్మ గారైన శ్రీమతి విబూధి సుకాయమ్మ గారి వద్దనే ఈ విద్యను నేర్చేరు. ప్రక్కవాయిద్య కారులు శ్రీమతి విబూధి కాంతమ్మ, శ్రీమతి విబూధి పుల్లమ్మ, శ్రీ విభూధి మల్లేశ్వరరావు. వినాయకచవితి, శ్రీరామనవమి, ఉత్సవాల రోజులలోనూ పెళ్లిళ్లప్పుడు ఈ కథ చెప్పించుకుంటారు. ఈ బృందం వారిది తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి గ్రామం.

ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద ఈ కళను ప్రదర్శించు బృందం ఇది ఒక్కటే. కొత్తవారెవ్వరూ నేర్చుకొనుటకు ముందుకు వచ్చుట లేదు. ఎందుకనగా ఈ కళపై బ్రతుకు తెరువు గడచుట కష్టం.